ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physics), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 276 మంగళవారం 01-10-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

**- 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం - డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి**




**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి హైదరాబాద్**

అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ ప్రక్రియ నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# నిర్మలాసీతారామన్‌కు ఊరట

**ఎన్నికల బాండ్ల కేసుపై హైకోర్టు స్టే**



**బెంగళూరు,సెప్టెంబర్ 30:** ఎన్నికల బాండ్ల కొనుగోలు చేయాలంటూ బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారావ ఎన్‌తో పాటు పలువురు బీజేపీ అగ్రనేతలకు సోమవారం కర్ణాటక హైకోర్టు భారీ ఊరట నిచ్చింది. ఈ కేసు విచారణను నిలిపివేస్తూ.. హైకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల బాండ్ల కొనుగోలు చేసేందుకు బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బీజేపీ అగ్రనేతలతో పాటు ఈడీ ఉన్నతాధికారులపై బెంగళూరు లోని తిలక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని ప్రత్యేక కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిలక్ నగర్ పీఎస్‌లో వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసేందుకు వివిధ సంస్థలను బెదిరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ అగ్రనేతలు, పలువురు ఈడీ ఉన్నతాధికారులపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో వారిపై జ్ఞానధికార్ సంఘర్ష పరిషత్ సంస్థ సహ అధ్యక్షుడు అదర్శ్ అయ్యార్ తిలక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించేందుకు ఆ స్టేషన్ పరిధిలోని పోలీసులు అభ్యంతరం తెలిపారు. దాంతో గతేడాది ఏప్రిల్‌లో చట్టసభ ప్రతినిధుల కోర్టును ఆయన ఆశ్రయించి.. పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఈ కేసు విచారణ నిలిపి వేసేలా ఆదేశాలు జారీ చేయాలంటూ బీజేపీ కీలక నేతలు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. దాంతో సోమవారం హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల బాండ్ల బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఈడీ ఉన్నతాధికారులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కర్ణాటక బీజేపీ అగ్రనేతలు నళిని కుమార్ కటిల్, విజయేంద్రలకు వ్యతిరేకంగా పోలీసులకు అదర్శ్ అయ్యార్ ఫిర్యాదు చేసిన విషయం విదితమే.

# తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత

**కాంగ్రెస్ కార్యకర్తల రాకతో ఘర్షణ**

**తొలి సమయం హైదరాబాద్,** హైడ్రా కూల్చివేతల కారణంగా జరుగుతున్న రాజకీయంలో నేతల మధ్య రాజకీయ వాగ్వాదాలు శృతి మించి పోతున్నాయి. ఫలితంగా దాడులకు సైతం దిగితున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న తెలంగాణ భవన్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తల రాకతో ఉద్రికత్త నెలకొంది. ఒక్క సారిగా వందల మంది రావడంతో పోలీసులు ఉలిక్కి పడ్డారు. విషయం తెలిసి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా రావడంతో.. తెలంగాణ భవన్ ఎదురట ఉద్రిక్తత ఏర్పడింది. బీఆర్ఎస్ సోషల్ మీడియాకు చెందిన వారు మంత్రి కొండు సురేఖపై నీచంగా కామెంట్లు పెట్టారని.. పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ వరంగల్ నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ముట్టడికి ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ కార్యకర్తలను అదుపు చేయడానికి పోలీసులు సరైన సంఖ్యలో లేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలే వారితో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ ఆందోళనల్లో మహిళా నేతలు,కార్యకర్తలు ఉండటంతో పరిస్తితి ఎటు వైపు వెళుతుందోనని కంగారు పడ్డారు. ఈ వివాదం కారణంగా అత్యంత బిజీగా ఉండే జూబ్లిహిల్స్ కేబీఆర్ పార్క్ రోడ్ లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు కాసేపటికి అందర్నీ పంపించివేశారు. ఓ వైపు హైడ్రా విషయంలో హైకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో ఇలా తెలంగాణ భవన్‌పైకి కాంగ్రెస్ కార్యకర్తల్ని ఉసిగొల్పడం వెనుక రాజకీయ కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలతో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం, టీ న్యూస్ చానల్ కార్యాలయం కూడా ఉంది.

# మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్**



**తొలి సమయం హైదరాబాద్,** మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్ధరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామి గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామి గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ. 40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ. 40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ. 1. 50లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్‌ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో.. ఆ జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్‌ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెళ్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు.. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది.

# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

- **శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు**
- **లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా - వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు**
- **ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు - సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గా తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.




# ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్

**- రుణామఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం - ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బిజెపి నేతల విమర్శలు**

**తొలి సమయం హైదరాబాద్,** ఇచ్చిన హామీలు మరిచావా? మరిచిపోయినట్లు నటిస్తున్నావా'.. అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతు హామీల సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు గంటల వరకు జరిగే ఈ దీక్షను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీశ్‌బాబు దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా ఏలేటి మాట్లాడుతూ రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు. రుణమాఫీ పూర్తిగా సాధ్యం కాదని తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు హామీలు ఇచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని గతంలోనే చెప్పానని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే పూర్తిగా అమలు చేశారన్నారు. రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పట్లో కేసీఆర్ కూడా పూర్తి చేయలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి హామీని కూడా ఆయన నెరవేర్చలేదు. రూ. లక్ష రుణమాఫీకి రూ. 24 వేల కోట్లు అవసరమైతే.. కేవలం రూ. 14 వేల కోట్లు ఇచ్చారు. అని ఈటల అన్నారు.


# మూసీ ప్రజల ఆగ్రహావేశాలను గుర్తించాలి !

**తొలి సమయం హైదరాబాద్,** ఏ ప్రభుత్వం వచ్చినా..తమ ప్రాధాన్యాలనే ఎంచుకుంటున్నారు తప్ప ప్రజల ఎజెండాతో ముందుకు పోవడం లేదు. ప్రజలకు ఏం చేస్తే మేలు కలుగుతుంది..దీర్ఘకాల సమస్యలను ఎలా పరిష్కరించాలి అన్న ధ్యాస కాని, పట్టుదల కానీ ఉండడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే ఉంది. ఒక్కరి నాయకత్వంలో ప్రభుత్వం నడవడం లేదని తేలిపోయింది. మంత్రులు ఎవరికివారు ముందుకు సాగుతు న్నారు. ఎవరికి తోచిన ప్రకటనలు వారు చేస్తున్నారు. సమిష్టిగా నిర్ణయాలు జరగడం లేదన్న ప్రచారం వస్తోంది.రుణమాఫీ విషయంలో స్పష్టత లేకుండా పోయింది. రేషన్ కార్డుల్లో స్పష్టత లేదు. అనర్హుల కార్డులు తొలగించే చర్యలు కానరావడం లేదు. బియ్యం ధరలను పెంచడం లేదు. ఆరోగ్యశ్రీపైనా స్పష్టత లేదు. ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఆరోగ్యశ్రీ అవసరం లేకుండా చేయవచ్చు. కానీ అలాంటి కార్యక్రమాలు కదలడం లేదు. అక్రమ నిర్మాణాలపైనా స్పష్టత కానరావడం లేదు. హైడ్రా చేపట్టిన కొన్ని కూల్చివేతలపై ప్రజల్లో స్పందన వచ్చిది. కానీ మూసీ కూల్చివేతల సరికి వచ్చే సరికి వ్యతిరేకత పెరుగుతోంది. మూసీ సుందరీకరణ ఎంత ముఖ్యమో..అక్కడి ప్రజల జీవనం కూడా అంతే ముఖ్యం. వారి అస్తుల రోణ కూడా అంతే ముఖ్యం అని తొలుత గుర్తించాలి. అంటే సామాన్యుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సి ఉంది. గత 20 ఏళ్లుగా ఆక్రమణలను చూసీచూడనట్లుగా వదిలేసి ఇప్పటికిప్పుడు ప్రజలను రోడ్డున పడేస్తామంటే సరికాదు. బ్యాంక్ లోన్లపై ప్రభుత్వం ఏం చేయబోతుందో చెప్పడం లేదు. జాగాలు అమ్మినవారు ఎవరు..రిజిస్ట్రేషన్ చేసిన వారు..కరెంట్ ఇచ్చిన వారు,నల్లా ఇచ్చిన వారంతా ప్రభుత్వాధకారులే అని మరవరాదు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆచరణ సాధ్యమయ్యే పనులే చేపట్టాలి. చెరువులు, జలాశయాల పరిరక్షణ అవసరమే. అంతమాత్రాన ఈ విషయంలో సామాన్యుల జీవితాలు కూడా ముఖ్యమేనని గమనించాలి. మూసీలో ఆక్రమణల పేరిట వేలాది ఇళ్లు కూల్చడం ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తుంది. హైడ్రా చర్యల వల్ల ఏ పాపం తెలియనివాళ్లు నిరాశ్రయులు అవుతున్నారు. ఫాం హౌజ్‌లను, అతిథి గృహాలను నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తే కూల్చినా ఫర్వాలేదు. అన్ని అనుమతుల తో పేదలు, మధ్యతరగతివారు నిర్మించుకున్న ఇల్లను అదికూడా, దశాబ్దాల క్రితం నిర్మించుకున్న వాటిని తొలగించాలనుకోవడం మంచిది కాదు. ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖంను అక్రమించడం పరిపాటిగా మారింది. రాజకీయ పార్టీలు ఇందుకు బాధ్యత వహించాలి. ఈ చర్యలను ఇకముందు ప్రోత్సహించకుండా చూసుకోవాలి. మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకోవడంలో తప్పు లేదు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కూడా తప్పుకాదు. అయితే... దశాబ్దాలుగా మూసీలో ఆక్రమణలు జరిగాయి. వేలాది మంది ఇళ్లను నిర్మించుకున్నారు. ఫాం హౌస్‌ల కూల్చివేతలు జరిగినప్పుడు ప్రజల్లో సానుకూల స్పందన ఏర్పడింది. అయితే, హైడ్రా దూకుడు పెంచి సామాన్య ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూడా కూల్చివేయడం ప్రారంభించగానే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. చెరువులు, జలాశయాల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లను ముందుగా నిర్ణయించకుండా, ఇతర శాఖల అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం సమర్థనీయం కాదు. అందుకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. దీనిని విపక్షాలు కూడా అవకాశంగా తీసుకుంటున్నాయి. దీంతో హైడ్రా చర్యలకు మొదటికే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తున్న చర్యల విషయంలో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుంది. మరోవైపు మూసీనది ప్రక్షాళన పేరుతో జనావాసాలను ఖాళీ చేయించడంపై కూడా ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. క్షేత్రస్థాయిలో విషయాలను తెలుసుకోవాలి. కూల్చివేతలకు తాత్కాలికంగా విరామం ప్రకటించాలి. మొత్తం పరిస్థితిని సమీక్షించాలి. రెండు రోజుల క్రితం సంగారెడ్డి వద్ద ఎవరో చెరువులో నాలుగు అంతస్తుల భవనం నిర్మించుకున్నారు. అలాంటి వాటిని కూల్చగానే ప్రజలు హర్షించారు. మూసీ ఆక్రమణలు జరగడానికి గత ప్రభుత్వాలే కారణం. సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. రాజకీయ పార్టీలు ఒత్తిళ్లు తెచ్చి ఆక్రమణల కు పాల్పడి నిర్మించుకున్న కాలనీలకు ఆయా శాఖల అధికారులతో నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను సమకూర్చాయి. ఓట్లకోసం ఖాళీ స్థలాలను ఆక్రమింపజేయడం మన రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. ఇలా ఆక్రమిత ప్రాంతాల్లో నిర్మితమైన ఇళు చేతులు మారాయి. ఇప్పుడు డబ్బు పెట్టి వాటిని కొనుగోలు చేసినవాళ్లు లబోదిబోమంటున్నారు. కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత బలపడకముందే ప్రభుత్వం మేలుకోవాలి. ప్రజల్లో మరింత వ్యతిరేక వ్యాపించక ముందే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో కూల్చివేతలు మాత్రమే జరుగుతున్నాయని, అభివృద్ధి పక్కకు పోయిందన్న వాదన వస్తోంది. నిజానికి ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందో..ఏం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందో అలాంటి వాటిపై దృష్టి సారించాలి. ప్రభుత్వం తలపెట్టిన మూసీ ప్రాజెక్టుపై మేధావులు, ఇంజనీర్లతో అధ్యయనం చేయాలి. ఆక్రమణలకు పాల్పడిన వారిని ముందుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు పాల్పడి ఇళ్లు నిర్మించి విక్రయించిన వారి నుంచి జరిమానా వసూలు చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లించడం వంటి చర్యలపై దృష్టిపెట్టాలి. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆక్రమణ అనేది హక్కుగా మారింది. హైడ్రా చర్యలను తొలుత స్వాగతించిన ప్రజలు, ప్రతిపక్షాలు ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారు. అంటే ప్రజలకు ఇబ్బంద ఇకలిగితే ఎవరైనా గళం ఎత్తుతారు. ఈ క్రమంలో హైడ్రాకు విధివిధానలు ఖరారు చేయాలి. ప్రజలకు గుదిబండగా మారిన పథకాలను సమీక్షించాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం వేగం పెంచాలి. గ్రామాల ప్రజలు నగరాలపై పడకుండా గ్రామాల్లో పనులు జరిగేలా చూడాలి. అక్కడ ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే నగరాలపై భారం కూడా తప్పుతుంది.

# శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

**- కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా - చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తాం**

**- హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం - వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా**



**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి హైదరాబాద్**

హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని అడిగింది. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించింది. గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా? అని అడిగింది. చట్టప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్లొద్దు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తారా? అని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది. కూల్చివేతకు యంత్రాలు, సిబ్బందిని కోరడంతో సమకూర్చామని బదులివ్వగా.. చార్మినార్ కూల్చివేతకు తహసీల్దార్ యంత్రాలు, సిబ్బంది అడిగితే ఇస్తారా? అని హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది?పొలిటికల్ బాస్‌లను సంతృప్తిపరిచేందుకు, పై అధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పని చేయొద్దు. చనిపోయే వ్యక్తిని కూడా చివరి కోరిక అడుగుతారు కదా? ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా? అధికారులు చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు.. జాగ్రత్త అంటూ హెచ్చరించింది. మూసీపై కూడా 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కదా? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా? హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికరం. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధరించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారని హైకోర్టు ప్రశ్నించింది. విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌ఫూర్ తహసీల్దార్‌ను ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరిహిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడించారు. ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు.

# రుణమాఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం

## మండిపడ్డ మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**తొలి సమయం నిజామాబాద్,సెప్టెంబర్30:** రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చక పోవడం కాంగ్రెస్ వైఫల్యమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 3,79 లక్షల రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా, 1.75 లక్షల మందికి మాత్రమే రైతులకు మాఫీ అయ్యిందన్నారు. ఇంకా 2.04 లక్షల రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 48 వేల మందికి గాను 32 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని వివరించారు. సంపూర్ణ మాఫీ చేసే వరకూ వదిలేది లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇంటింటి హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి, సీజనల్, ఇతర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుందని వేముల గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌కు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నదని, దీంతో సీజనల్ వ్యాధులు విజృంభించాయన్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంల సేవలను కూడా సరిగా వాడుకోలేక పోతోందన్నారు. వెంటనే హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కా పాడాలని కోరారు. ప్రభుత్వ దవాఖానల్లో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, చికెన్ గున్యా లాంటి వాటికి మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఉమ్మడి జిల్లాలో సగం మంది రైతుల రుణాలను కూడా మాఫీ చేయలేదని, రైతు భరోసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చి కొంటామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మక్క, సోయా, వరి పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వమే ఆయా పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్ణయించిన ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారని, చెప్పినట్లే బోనస్ చెల్లించి రైతుల పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా మక్కజొన్న సాగు చేశారని, పంట కోతలు కూడా ప్రారంభమయ్యాయన్నారు. కానీ ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. దీంతో దళారులు తక్కువ ధరకే కొంటుండడంతో రైతులు ఎకరాకు రూ.60 వేల దాకా నష్టపోతున్నారన్నారు. మక్కకు కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర రూ.2,225లకు తోడు కాంగ్రెస్ ఇస్తామన్న రూ.500 బోనస్ చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సోయా పంట మద్దతు ధర రూ.4,892 కాగా, దళారులు రూ.4,300 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ వ్యాపారులు సోయా కొనడం ద్వారా రైతులు రూ.500 బోనస్‌తో కలిపి క్వింటాల్‌కు రూ.1100 నష్టపోతున్నారన్నారు. వడ్లకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు సన్నవడ్లకే ఇస్తామని మాట మార్చిందని దుయ్యబట్టారు. రుణమాఫీ విషయంలోనూ అలాగే చేసిందన్నారు.

## దండు తిరుపతి కుటుంబానికి ఆత్మీయ పరామర్శ

**మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న చదువు అన్నారెడ్డి**



**తొలి సమయం భూపాలపల్లి సెప్టెంబర్ 30 :**
మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన దండు తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా తన సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు..ముల్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి సోమవారం మృతుని ఇంటికి వెళ్లి దండు తిరుపతి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించి..మృతుని కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి..ఓదార్చి...మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి..తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా చదువు అన్నారెడ్డి మాట్లాడారు. మృతుడు దండు తిరుపతి క్రికెట్ ప్లేయర్ గా తన ఆట తీరుతో టీంను గెలిపించి..ఎన్నో బహుమతులను సాధించి మొగుళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ఆయన మృతి తీరని లోటన్నారు. దండు తిరుపతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెక్క శ్రీధర్, బండారి రామస్వామి, ఎరబాటి మహేందర్, అరికాంతపు అన్నారెడ్డి, బండారి బిక్షపతి, దేవునూరి కుమారస్వామి, గుడిమల్ల రమేష్ తదితరులున్నారు.

## 'యా' అనొద్దు.. ఇది కాఫీ షాపు కాదు.. లాయర్‌పై సీజేఐ ఆగ్రహం

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 30 :**



సుప్రీంకోర్టులో ఒక కేసు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఓ న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించే క్రమంలో పదేపదే 'యా' అంటుండటంపై సీజేఐ విస్మయం వ్యక్తం చేశారు. 'యా' అనేది గౌరవప్రదమైన పదం కాదని ఆ న్యాయవాదికి సీజేఐ సూచించారు. "మీరు కేఫ్‌లో లేరు.. కోర్టు రూంలో ఉన్నారు.. పదాలను జాగ్రత్తగా వాడండి.. యా అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం" అని సీజేఐ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు.

## నిలకడలో నూకల నరేష్ రెడ్డి ఆరోగ్యం

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 30:**



సీనియర్ రాజకీయ నాయకులు, స్నేహ యువ కేంద్ర వ్యవస్థాపకులు నూకల నరేష్ రెడ్డి గుండెపోటుకు గురయ్యారు అనే వార్త మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాల్లోని ప్రజల్లో విషాదంతో కూడిన ఉత్కంఠ చోటు చేసుకున్నది. వెంటనే హైదరాబాద్ నానక్ రామగూడ లోని స్టార్ హాస్పిటల్ లో అత్యవసర విభాగంలో వెంటనే చికిత్స అందడం మూలంగా.. నరేష్ రెడ్డి ఆరోగ్యం సేవ్ జోన్ లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది.. రెండు నియోజకవర్గాల్లోని యూత్,ప్రజలు నరేష్ రెడ్డి తిరిగి ఆరోగ్యంతో రావాలని కోరుకుంటున్నారు.

## భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్న భద్రాద్రి కొత్తగూడెం ఎక్సైజ్ అధికారులు




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 30 :**
పక్కా సమాచారం మేరకు పాత మార్కెట్ లో తనిఖీలు నిర్వహించిన ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు స్విఫ్ట్ డిజైర్ కార్ లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 138 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అధికారులు అరెస్టు చేశారు. ఉపయోగించిన కార్, సీజ్ చేశారు.

## శరన్నవరాత్రికి సిద్ధమైన బాసర

**3నుంచి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు**

**బాసర,సెప్టెంబర్30:** చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ సరస్వతీ ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నది. వచ్చే నెల 3 నుంచి 12 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శన మివ్వనున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున అక్షర శ్రీకర పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పలు సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు తొమ్మిది రూపాలలో భక్తులకు దర్శనమిస్తారు. మొదటి రోజైన అక్టోబర్ 3న శైలపుత్రిగా, రెండో రోజు బ్రహ్మచారిణి, మూడో రోజు చంద్రగంట, నాలుగో రోజైన అక్టోబర్ 6న కూష్మాండ అవతారం, ఐదో రోజు స్కందమాత, ఆరో రోజు కాత్యాయని అవతారం, ఏడో రోజు కాళరాత్రి అలంకారం, ఎనిమిదో రోజు మహా గౌరీ, తొమ్మిదో రోజు సిద్ధ ధాత్రి అలంకారం భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ తొమ్మిది రోజులూ ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తారు.అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవానలు పురస్కరించుకుని పలు ఆర్జిత సేవలు రద్దు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.



# వన్ నేషన్ పేరుతో ప్రజాస్వామ్యం ఖూనీ

### - రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే కుట్రలో మోడీ - సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపణ

**తొలి సమయం హైదరాబాద్,** వన్ నేషన్ పేరిట హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ విమర్శలు చేశారు. వన్‌నేషన్ పేరుతో హక్కులను కాలరాస్తు ఆర్డినెన్సు లు తీసుకొచ్చే ఆలోచనలను కేంద్రం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. అదే జరిగితే ప్రజాస్వామ్యం ఉండదని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమవు తామని వార్నింగ్ ఇచ్చారు. నేపాల్‌లో అధిక వర్షాల ప్రభావం బీహార్ మీద పడిందని చెప్పారు. దాన్ని పరిశీలించడానికి కేంద్ర పార్టీ బృందం వెళ్తోందని తెలిపారు. అక్కడ ఎలాంటి సహాయచర్యలు చేపట్టాలనే దానిపై సమావేశంలో చర్చించిన తర్వాత ప్రకటిస్తామని అన్నారు.. హైడ్రాపై నారాయణ షాకింగ్ కామెంట్స్ చేశారు. హైడ్రా చాలా హడావుడి చేస్తోందన్నారు. వికారాబాద్‌లో ఫిరంగి నాలానీ ప్రక్షాళన చేయాలని గతంలో వికారాబాద్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ర్యాలీ చేపట్టామని గుర్తుచేశారు. చెరువులు, కుంటలు ఉంటే భూ గర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అక్రమ నిర్మాణాలు కూల్చితే పెద్దగా సమస్యే లేదని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించి మూసీ ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు.. కొంతమంది అడ్డు పడుతారు..సమస్య ఉంది కాబట్టి వ్యతిరేకిస్తారని అన్నారు. నిర్వాసితులను కొత్త ఇళ్లలోకి తరలించిన తర్వాత కూల్చాలని సూచించారు. పేదలకు ప్రత్యామ్నాయాలు చూపకుండా కూల్చోద్దని కోరారు. ఫిరంగి నాలాను ప్రక్షాళన చేయాలని అన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లు అక్రమంగా ఉంటే కూల్చాల్సిందేనని అన్నారు. పేదలకు అన్యాయం చేయొద్దని తెలిపారు. భారత దేశంలో మౌలిక సదుపాయాల కోసం విపరీతంగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. హైవేలకు , ఎక్స్‌ప్రెస్ హైవే లు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అయితే... ఎక్స్‌ప్రెస్ హైవేలో సైడ్స్‌లో చాలా హైట్‌లో గోడలు కడుతున్నారని వివరించారు. రైతుల భూములు చుట్టూ ఉంటాయని... వారు ఎక్కడ నుంచి నడవాలని ప్రశ్నించారు. తాత్కాలిక ఉపశమనం కోసం అక్కడక్కడ గ్యాప్ ఇస్తున్నారని చెప్పారు. కానీ తమ డిమాండ్ మొత్తం దేశవ్యాప్తంగా ఎక్స్ ప్రెస్ వేలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలనేదే ప్రధాన డిమాండ్ అని తెలిపారు. సర్వీస్ రోడ్‌లో ఉండాల్సిందేనని చెప్పారు. అభివృద్ధి జరగాలి.. అంటే... అదాని అభివృద్ధి కాదని.. అందుకే కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి లేఖ రాశామని తెలిపారు. రైతులకు అన్యాయం చేస్తే... తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని సీపీఐ నారాయణ హెచ్చరించారు.

# కెసిఆర్ పదేళ్లపాటు రైతులను మోసం చేశారు

### - ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం - బిజెపి రైతు దీక్షలో ఎంపి రఘునందన్ రావు



**తొలి సమయం హైదరాబాద్,** కేసీఆర్ పదేళ్ల పాటు చాలా హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారని.. దీంతో ఎందరో అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. చనిపోయిన రైతు కుటుంబాలను కనీసం పరామర్శించని బీఆర్ఎస్ నేతలు ఇవ్వాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు భూసార పరీక్షలు చేయలేదని చెప్పారు. నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ అదే విధానాన్ని అవలంభిస్తున్నాయని ధ్వజమెత్తారు. సోమవారంఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పంట నష్టపోతే ఆదుకునేందుకు ఫసల్ బీమాను కేంద్రం తీసుకువస్తే.. కేసీఆర్ ఎందుకు తెలంగాణలో అమలు చేయనివ్వ లేదని ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత అపఖ్యాతి మూటగట్టుకుందో.. 10 నెలల్లో కాంగ్రెస్ అంత మూట గట్టుకుందని విమర్శించారు. కేసీఆర్.. ఫామ్ హౌస్‌ను జాతికి అంకితం చేస్తావా? ఏం చేస్తావో తెలియదని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కేసీఆర్ అవినీతి లక్ష కోట్లను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కక్కిస్తామని హెచ్చరించారు. నాడు పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారని.. కానీ ఇప్పుడు సిట్టింగ్ జడ్జి దొరకలేదా? రిటైర్ అయిన జడ్జితో సిట్ వేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ మూసీ సుందరీకరణ పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు. తెలంగాణలో రైతుల సమస్యలు తీర్చడం బీజేపీకే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ఒక 420 అనే విషయం అందరికీ తెలుసునని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు చేశారు.

# ప్రాయశ్చిత్త దీక్షను ముగించనున్న పవన్ కళ్యాణ్

### - నేటి సాయంత్రి తిరుపతికి రాక..అలిపిరి వద్ద పూజలు - మెట్ల మార్గంలో రాత్రికి తిరుమలకు చేరుకోనున్న పవన్

**తిరుమల,సెప్టెంబర్30:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం తిరుమలకు రానున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉపముఖ్యమంత్రి.. ప్రాయశ్చిత్త దీక్ష విరమణ సందర్భంగా తిరుమలకు వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు తిరుమల్లోనే ఉండనున్నారు. సాయంత్రం అలిపిరి పాదాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాత్రి నడక మార్గం గుండా తిరుమలకు పవన్ చేరుకోనున్నారు. అక్టోబర్ 2 ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.దర్శనాంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. క్యూలైన్లను పరిశీలించనున్నారు. అనంతరం టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. బుధవారం రాత్రి కూడా కొండపైనే బస చేస్తారు. ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష గురువారానికి పూర్తవుతుంది. దీక్ష విరమణ అనంతరం గురువారం సాయంత్రం 4 గంటలకు కొండ కిందకు చేరుకుంటారు. తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు. కాగా.. ఏడుకొండలవాడు కొలువైన క్షేత్రం తిరుమలలో ఎంతో పవిత్రంగా భావించే లడ్డూలో అపవిత్ర పదార్థాలు వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అపచారానికి ప్రాయశ్చిత్తంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 22 నుంచి 11 రోజులపాటు ఆయన ప్రాయశ్చిత దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు. దీక్ష విరమణ కోసం తిరుమల కొండకు వెళ్లనున్న పవన్.. స్వామివారిని దర్శించుకుని దీక్షను విరమించనున్నారు.' ఏడుకొండలవాడా..! క్షమించు.అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు వికలమైంది. అపరాధ భావానికి గురైంది. ప్రజాక్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించింది. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించా' అంటూ దీక్ష చేపట్టే ముందు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ రైతులను నమ్మించి మోసం చేసింది

### - హామీలు ఇచ్చి గద్దెనెక్కాక వాటిని మరచి పోయారు - ఇందిరాపార్క్ వద్ద దీక్షలో ఎంపి అర్వింద్ విమర్శలు

**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్ 30:** కాంగ్రెస్ రైతులను నమ్మించి మోసం చేసిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శించారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కాక ఇప్పుడు వాటిని మరచి పోయారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేఎల్పీ నేత అయినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన ఎన్నో స్కాములు, అవినీతిని బట్టబయలు చేశారని అన్నారు. కాంగ్రెస్‌కు హైదరాబాద్‌లో సీట్లు రాలేదు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలకు గ్రామీణ ప్రాంతాల్లో ఓట్లు వచ్చాయని చెప్పారు. సోమవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అందుకే ఇక్కడ పేదల ఇళ్లను కూలుస్తు న్నారని విమర్శించారు. తొమ్మిదేళ్లు తెలంగాణలో ప్రజా కంటగింపు పాలనను చూశామన్నారు. కేసీఆర్ ఇక అధికారంలోకి రాడని.. నేరుగా సీఎం రేవంత్‌రెడ్డి పేదల ఇళ్లను కూలుస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలను ఒకలా.. హిందువులను మరోలా చూస్తున్నారని ధ్వజమెత్తారు. హిందువుల ఇళ్లను మాత్రమే హైడ్రా కూలుస్తుందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీలేదు.. రైతు భరోసా లేదు.. బోనస్ ముచ్చటే లేదని మండిపడ్డారు. ప్రమాదవశాత్తు పంట నష్టం జరిగితే ఆదుకునే నాథుడే లేరని ఎంపీ అరవింద్ అన్నారు. కేసీఆర్.. ఒక ఎకరాకు కోటి సంపాదిస్తున్నాడట.. కోటి సంపాదన ఎలా సాధ్యమో తెలుసుకునేందుకు ప్రభుత్వం నుంచి ఒక టీమ్‌ను ఆయన ఫాంహౌస్‌కు కూడా పంపాలని కోరారు. పరిశీలించడానికి రేవంత్ టీంను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు గైడ్ చేయాలని సూచించారు. కేసీఆర్ దిగిపోయాక ఆయన మాటలను చాలా మిస్ అవుతున్నానని అన్నారు. ఉద్యమ సమయంలో ఆయన పులిలా ఉన్నారు.. ఇప్పుడు పిల్లి లాగా అయ్యారని ఎంపీ అరవింద్ విమర్శలు చేశారు. కేసీఆర్.. తెలంగాణను నట్టేటా ముంచారని ఎంపీ అరవింద్ ÷ర్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దారిలో పోతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు అగ్రికల్చర్ పాలసీ ఎందుకు తీసుకురాలేదని ఎంపీ అరవింద్ ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అల్లం, పసుపుకు తేడా తెలియదని.. ఆయన కూడా ఈరోజు మాట్లాడుతున్నారని ఎంపీ అరవింద్ ఎద్దేవా చేశారు. కేసీఆర్‌లాగే వరి మాత్రమే వేసుకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. రేవంత్ ప్రభుత్వంలో రైతు భరోసా కాదు.. బీమా కూడా అందట్లేదని ఎంపీ అరవింద్ ఆరోపించారు. మాజీ ప్రధాని ఇందిరమ్మను కూడా ప్రశాంతంగా ఉండనివ్వ కుండా ఇంకా బదనాం చేస్తున్నారని అన్నారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూళ్లను ప్రారంభిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉంటే.. కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పడుతుందని చెప్పారు. ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని కోరారు. కేసీఆర్‌ను



ఆయన ఫ్యామిలీని చూసి ఇప్పటి పరిస్థితుల్లో ఎవరూ ఓటు వేయరని అన్నారు. బీజేపీ నేతలు అంతా ఇలాగే కలిసి కట్టుగా బలమైన అపొజిషన్‌గా వెళ్తే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం మనదేనని ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు.

# పవన్ వ్యాఖ్యలకు వక్ర భాష్యాలా...

### మండిపడ్డ సోదరుడు నాగబాబు

**తొలి సమయం అమరావతి,సెప్టెంబర్ 30:** తిరుమల లడ్డూ వ్యవహారం నేపథ్యంలో.. సనాతన ధర్మంపై దాడి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల హెచ్చరించిన క్రమంలోఆయన సోదరుడు నాగబాబు సమర్థించారు. కొందరు విమర్శలకు దిగిన నేపథ్యంలో పవన్ సోదరుడు నాగబాబు స్పందించారు. హిందువులే హిందువులను అవమానించడం సబబుకాదని ఆయన వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ అదే విషయాన్ని ప్రస్తావించారని, పవన్ కల్యాణ్ అసలైన సెక్యులర్ అని సమర్థించారు. పవన్‌ను విమర్శించేవారు సూడో సెక్యులర్స్ అని ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ గురించి ఒక్కటే మాట.. అన్నీ మతాలను అందరూ గౌరవించాలని నాగబాబు వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో ఖచ్చితంగా హిందూధర్మ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సనాతన ధర్మానికి హాని కలిగితే ఎటువంటి పరిస్థితిలోనూ ఊరుకునేది లేదని, ప్రాణాలు ఇచ్చేందుకైనా తాను సిద్ధమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల హెచ్చరించారు. తిరుమలలో లడ్డూ కల్తీ వ్యవహారంలో వెంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి క్షమాపణలు కోరుతూ ఆయన 11 రోజుల ప్రాయశ్చిత దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానం గుడి మెట్ల మార్గాన్ని నీళు పోసి కడిగి శుభ్రం చేశారు. ఆ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే పవన్ చేసిన ఈ వ్యాఖ్యలే లక్ష్యంగా కొందరు విమర్శలకు దిగుతున్నారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తలు

### ఇజ్రాయిల్ దాడులతో పెరుగుతున్న ఆందోళనలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30:** ఇజ్రాయెల్ హిజ్బుల్లా అగ్రనాయకత్వాన్ని అంతమొందిస్తూ వస్తోంది. సెప్టెంబర్ 27న హిజ్బుల్లా గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను చంపేసింది. గత వారంలో వైమానిక దాడుల్లో 7 మంది కీలక కమాండర్‌లను హతమార్చింది. టెర్రర్ గ్రూప్ సెంట్రల్ కౌన్సిల్‌లోని సీనియర్ సభ్యుడు నబిల్ కౌక్‌ను కూడా చంపేశారు. భీకర దాడులు కొనసాగుతున్నప్పటికీ హిజ్బుల్లా దళాలు ప్రతిఘటిస్తూనే ఉన్నాయి.హిజ్బుల్లా నేత నస్రల్లా మరణం తరువాత మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగాయి. నస్రల్లా మృతితో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు. దక్షిణ బీరుట్‌లోని హిజ్బుల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడులు చేసిన తర్వాత ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. నస్రల్లాను అంతమొందించడంతో ఖమేనీని సురక్షిత ప్రదేశానికి తరలించారు. లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలోని ఓ నివాస భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఎఆఈ) దాడులు చేయడం ఇదే తొలిసారి. కోలా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనం పైఅంతస్తుపై ఐడీఎఫ్ బాంబులు ప్రయోగించింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు నివాస సముదాయాలపైనా విరుచుకుపడటంతో ప్రాణనష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు జరిపింది. తాజా దాడిలో 100 మందికి పైగా మరణించారు.350 మందికి పైగా గాయపడినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. శనివారం జరిగిన వైమానిక దాడుల్లో 33 మంది మృతి చెందగా, 195 మంది గాయపడ్డారు. గత రెండు వారాలుగా లెబనాన్‌లో ఐడీఎఫ్ జరుపుతున్న దాడుల్లో మృతుల సంఖ్య మొత్తంగా వెయ్యి దాటినట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి 9:30కు ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో నస్రల్లా మరణించినట్లు హిజ్బుల్లా శనివారం ప్రకటించింది. బీరుట్‌లోని హిజ్బుల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం 80 టన్నుల బాంబుతో దాడి చేసింది. నస్రల్లా తన కుమార్తెతో అక్కడ ఉన్నాడని తెలిసింది. బాంబు దాడి అనంతరం.. ఇజ్రాయెల్ సైన్యం తన సోషల్ మీడియా ఖాతాలలో 'హసన్ నస్రల్లా ఇకపై ప్రపంచాన్ని భయపెట్టలేడు' అని పోస్ట్ చేసింది.

## ఆనంద కన్వెన్షన్‌లో వాటా ఆరోపణలు

### కాంగ్రెస్ ఎంపి అనిల్ యాదవ్‌పై హరీష్ మండిపాటు

**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్30:** ప్రజా సమస్యలపై పోరాడుతున్న నా పై బురదజల్లే వికృత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి గోబెల్స్ ప్రచారాన్ని ఆశ్రయిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాయత్ సాగర్‌లో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆనంద కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు వాటాలు ఉన్నాయంటూ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎలాంటి రుజువులు లేకుండా అనిల్ కుమార్ యాదవ్(ఓఖ ంనితి ఐబీపజీస జజీటజీల) గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. తనకు గోల్కొండ, చార్మినార్‌లో కూడా వాటాలు ఉన్నాయని అంటారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్న అనిల్ కుమార్ యాదవ్‌కు లీగల్ నోటీసు పంపుతున్నా.. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

## భారతీయ తత్వశాస్త్రంలో అనేక విషయాలు

### పసలేని వారి వాదనలు పట్టించుకోవద్దు వెంకయ్య నాయుడు




**గుంటూరు,సెప్టెంబర్30:** భారతతత్వ శాస్త్రంలో లౌకిక, అలౌకిక అంశాలు చాలా ఉన్నాయని భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. మన ఉపనిషత్తులలో ఎన్నో మంచి అంశాలు ఉన్నాయని వివరించారు. స్వామి వివేకానంద అమెరికాలో చేసిన ప్రసంగంలోని అంశాలు ఉపనిషత్తుల్లో నుంచి తీసుకున్నవేనని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.గుణం లేని వారు కులం పేరు, మానవత్వం లేని వారు మతం పేరు, పసలేని వారు ప్రాంతం పేరు ఎత్తుతారనే గుర్రం జాషువా మాటలు ఈ సందర్భంగా ప్రస్తావించాలని అన్నారు. చైతన్యం విషయంలో భారత ఉప ఖండం ప్రపంచంలోని చాలా దేశాల కంటే ముందంజలో ఉందని తెలిపారు. కాస్మాలజీ, మెటా ఫిజిక్స్ వంటి శాస్త్రాలు కూడా మన తత్వాల్లో ఉన్నాయని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు, ఆది శంకరాచార్యులు తాత్వికతను ప్రముఖంగా చెప్పారని గుర్తుచేశారు. వేమన శతకం చదివితే అద్భుతమైన ప్రాపంచిక చింతన అలవడుతుందని తెలిపారు. ఇటీవలి కాలంలో జిడ్డు కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారత తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన వారు కొత్త సచ్చిదానంద మూర్తి గురించి వింటున్నామని అన్నారు. ముగ్గురు తెలుగువారు కావటం మన అదృష్టమని చెప్పారు. విజ్ఞానం సముపార్జించాలి.. ఇతరులతో పంచుకోవాలి.. అందులోనే ఆనందం ఉంటుందని చెప్పారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు మన తత్వశాస్త్రం పరిష్కారాలను చూపించగలదని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి అన్ని స్థాయిల్లో భారతీయ తత్వచింతనను అలవాటు చేసుకోవాలని సూచించారు.

## ఎపి వరదసాయానికి అందుతున్న విరాళాలు

### స్కూల్స్ మేనేజ్ మెంట్స్ 50లక్షలు అందచేత

**అమరావతి,సెప్టెంబర్30:** వరద బాధితుల కోసం విరాళాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. బాధితులను ఆదుకునేందుకు మరికొంతమంది ప్రముఖులు ముందుకొచ్చారు. సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రముఖులు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ (ఐసీఎమ్ఏ) ప్రతినిధులు రూ.50 లక్షల విరాళం అందజేశారు. అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ సఫీ నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్ స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7,86,000 విరాళంగా అందజేశారు. తెనాలి పిడపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1,21,000 విరాళం అందించారు. అలాగే మచిలీపట్నంకు చెందిన ఎమ్.ధనలక్ష్మి రూ.లక్ష విరాళం, అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10వేలు విరాళం ఇచ్చారు. కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ÷రిద్దిరోజుల క్రితం గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116 , అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య రూ.5 లక్షలు, నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్.దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి.సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేతృత్వంలో ప్రజలు, వివిధ సంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.2,95,000, నవ్యాంధ్రప్రదేశ్ ఎ÷-లాస్టిక్ మానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధి జయకుమార్ రూ.2,50,000, మదనపల్లెకు చెందిన గో÷-డలెన్ వాలీ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ ఎన్.వి రమణారెడ్డి, కట్టా దొరస్వామి నాయుడు రూ.2 లక్షలు, అనంతపురానికి చెందిన వి.సురేష్ నాయుడు లక్ష రూపాయలు, బీజేపీ మజ్దూర్ విభాగం నాయకుడు నాగేశ్వరరావు రూ.10వేలు అందజేశారు. కాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం

# ఏకశిల విద్యసంస్థలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథిగా షి టీమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సుజాత**




**తొలి సమయం హన్మకొండ, సెప్టెంబర్ 30**
ఏకశిలా హై స్కూల్ పెంబర్తి, హసన్ పర్తి, హన్మకొండలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరా న్నంటాయి. విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు,బంతి, చామంతి, గునుగు, గోరంట తో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షీ టీమ్స్ కె సుజాత , అనురాగ్ హెల్పింగ్ హాండ్ సొసైటీ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కె అనితా రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ పండుగలు మనిషికి మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవి అని కావున మన సాంప్రదాయాలు సంస్కృతులు ముందు తరం కూడా తెలియాలంటే పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలియజేశారు. ఈ సందర్భంగాఅతిథి బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ పండుగ అని తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక, బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ షీ టీమ్స్ కె సుజాత మాట్లాడుతూ ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులపాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలిపారు. అనురాగ్ హెల్పింగ్ అండ్ సొసైటీ చైర్మన్ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కే అనిత రెడ్డి తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటున్నారు. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒకచోట చేరి ఆడి పాడి సంతోషంగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ పండుగ ఒకటే అని చెప్పడం తెలంగాణకే గర్వకారణం ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్స్ జి సువిజా రెడ్డి , ఎం జితేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కే స్వర్ణ రాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు




**తొలి సమయం, ఎల్కతుర్తి, సెప్టెంబర్ 30 :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల బారాస అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో మండలం లోని పలు గ్రామాల్లో కేక్ కట్ చేశారు. మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని సతీష్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి,సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్,మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, జాగృతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రమ్ గౌడ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్,సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి ,కొమురయ్య, సాంబమూర్తి గౌడ్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, శివాజీ,రాజ్ కుమార్, యూత్ నాయకులు స్వామి రావు,కార్తీక్ సాంబరాజు,మహిళ నాయకులు మేరీ ,కృష్ణవేణి,రజిత, అనూష,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

**కమీషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి**

**వింగ్ అధికారులతో మేయర్ గుండు సుధారాణి ఏర్పాట్ల పై సమీక్ష**

**తొలి సమయం వరంగల్, సెప్టెంబర్ 30**
సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ కౌన్సిల్ హాల్లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో చేయాల్సిన ఏర్పాట్ల పై సంబంధిత విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి మేయర్పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. బల్దియా ఆధ్వర్యంలో ఇటీవల గణేష్ నిమజ్జనాన్ని విజయవం తంగా నిర్వహించడంపై, అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలలో క్షేత్ర స్థాయిలో సమిష్టిగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి మేయర్ అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో దసరా, బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటారని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియా వ్యాప్తంగా బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం నిమిత్తం బల్దియా పరిధిలోని చిన్న వడ్డేపల్లి, కట్ట మల్లన్న , ఉర్సు గుట్ట రంగ లీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగసాయిపేట, ఖిలా వరంగల్, బేస్తం చెరువు, మామునూరు పెద్ద చెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి దేవాలయం, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువు, తదితర చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు అక్టోబర్ 4వ తేదీ లోగా పూర్తి కావాలని ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఎలాంటి లోటుపాట్లకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లుత్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఇన్చార్జి సిపి రవీందర్, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, శానిటే షన్ ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అవార్డులు నగర ప్రతిష్టను పెంచుతాయి

**- నగర మేయర్ గుండు సుధారాణి - నైబర్హుడ్ ఛాలెంజ్ పోటీలో బల్దియా కు ఎక్సలెన్స్ సర్టిఫికేట్**

**- సర్టిఫికేట్ ను మేయర్ కు అందజేసిన అధికారులు**

**తొలి సమయం, వరంగల్, సెప్టెంబర్ 30**
అవార్డులు నగర ప్రతిష్టను పెంచుతాయని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ యుఏ ) ఇటీవల నిర్వహించిన నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ ఎన్ సి)పోటీల్లో స్మార్ట్ సిటీ నగరాల్లో టాప్ -5 లో గ్రేటర్ వరంగల్ నగరం ఎంపికై ఢిల్లీలో పొందిన ఎక్సెన్స్ సర్టిఫికేట్ ను బల్దియా ఇంజనీరింగ్ అధికారులు సోమవారం ప్రధాన కార్యాలయం లో మేయర్ కు అందజేశారు. ఈ సందర్భం గా సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సెన్స్ దక్కడానికి విశేష కృషి చేసిన ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తి తో పనిచేస్తూ నగరానికి మరిన్ని అవార్డులు గుర్తింపు దక్కేలా అధికారులు పని చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,ఈ ఈ శ్రీనివాస్,డి ఈ లు కృష్ణ మోహన్,కృష్ణ మూర్తి, రంగా రావు, ఏఈలు హరి కుమార్,పాల్గొన్నారు.

## మీ సేవలు నేటితరం వారికి స్ఫూర్తిదాయకం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**తొలి సమయం, వరంగల్, సెప్టెంబర్ 30**
ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించి మీరూ నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని, పదవీవిరమణ పొందుతున్న ఎస్.ఐలు సయ్యద్ యూసుఫ్, కుమారస్వామిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్కుమార్, ఏసీపీ సురేంద్ర,ఆర్.ఐలు ఆర్.ఎస్.ఐలు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి



**తొలి సమయం, చర్ల, సెప్టెంబర్ 30**
చర్ల మండలంలో శనివారం తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశానికి హాజరైన మండల విద్యా శాఖ అధికారి పి వీ రమణ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అంకితభావం తో పని చేసి మండలానికి మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నతస్థాయికి వచ్చేలా మంచి బోధన చేయాలన్నారు. సమయ పాలన పాటించాలని ,ఎఫ్ ఆర్ ఎస్ 100 % నమోదు చేయలన్నారు .మధ్యాన్న భోజనం పర్యవేక్షణ చేస్తూ మెనూ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు .ఎఫ్ ఎల్ యెన్ సమర్ధవంతం గా నిర్వయించాలని కోరారు. నూతనంగా చర్ల మండల విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టిన పివీ. రమణ ను తేగడ కాంప్లెక్స్ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు .కాంప్లెక్స్ హెచ్ ఏం ,మండల ఏం యెన్ ఓ గా ఆయన కృషిని కొనియాడారు .ఈ సందర్భంగా ఏంఈఓ మాట్లడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమం నందు సంఘాల భాద్యులు ,ప్రధానోపాధ్యాయులు ,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మాజీ ఎంఎల్ఏ వొడితెల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**తొలి సమయం కరీంనగర్ సెప్టెంబర్ 30**



మండల బారాస అధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో మండలం లోని పలు గ్రామాల్లో కేక్కట్ చేశారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని సతీష్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ జిల్లా రైతు నాయకులు ప్యాక్స్ అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి,బారాస మండల ప్రధాన కార్యదర్శి చేల్మల్ల రాజేశ్వర్ రెడ్డి,మాజి సర్పంచ్ లు,మాజి ఎంపిటిసిలు,బత్తుల కొమురయ్య ,చిక్కుల సంపత్, బొడిగే పద్మజ,బత్తుల సరోజన,తొంట కాంతమ్మ, తొంట ఓదెలు,గ్రామ అధ్యక్షులు శంకర్ నాయక్,ఎసిక ఐలయ్య,కొంకట సంపత్,పిల్లి కొమురయ్య,మునిపాల శ్రీనివాస్,గొల్లపల్లి శ్రీనివాస్,ఎరుకొండ శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు ఓరుగంటి దేవేంద్ర,అబ్బిడి రవిందర్ రెడ్డి,బత్తుల లక్ష్మి, నారాయణ,తీరుపతి గౌడ్, రవీందర్ గౌడ్,వర్నె మోహనరావు,వెన్నమల్ల రమేష్,పరకాల నారాయణ,చాడ ఆద్దిరెడ్డి, పున్నం కొమురయ్య,రమణ చారి,రమేశ్ నాయక్,తొంట రజనీకాంత్,మండల యూత్ నాయకులు మాదం స్వామి, అంజిరెడ్డి,మోహన్,చిరంజీవి, కందుల ఆంజి,మోహన్ రెడ్డి, శ్రీనివాస్ కార్యకర్తలు అబిమానులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారం లో వేగం పెంచండి

**తొలి సమయం వరంగల్, సెప్టెంబర్ 30**



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్. 21,హెల్త్, సానిటేషన్. 10, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 04,టౌన్ ప్లానింగ్. 40, ఎలక్ట్రికల్. 01, మొత్తం 76 పిర్యాదులు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్, చంద్ర రాజయ్య సిఎంహెచ్ ఓ డా.రాజేశ్, బయలజిస్ట్ మాధవరెడ్డి హెచ్ ఓ రమేష్,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101